## పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ పూర్తి




-ర్యాండమైజేషన్ నిర్వహించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు

2 లో

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్తంభాద్రి భద్రాద్రి

బుధవారం | 10 | డిసెంబర్ | 2025 పేజీలు : 8

## నియోజకవర్గంలో
# సిపిఐకి ఏడు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం








**- 2 ఇంక్లైన్ సర్పంచ్,**
**8 వార్డులు క్లీన్‌స్వీప్**
**- అభినందించిన కూనంనేని, సాబీర్ పాషా**

**ప్రజాప్రజక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో మొత్తం ఏడు సర్పంచ్ స్థానాలతో పాటు 2ఇంక్లైన్‌కు చెందిన 8 వార్డుల్లో సిపిఐ బలపరిచిన సభ్యులు సిపిఐకి ఏకగ్రీవం అయ్యారు. ఈ ఏడు పంచాయితీల్లో సర్పంచ్‌లు, 2 ఇంక్లైన్ 8 వార్డుల్లో పోటీలో ఉన్న వారు ఉప సంహరించుకోవడంతో స్థానాలను సిపిఐ దక్కించుకుంది. సుజాతనగర్ మండలం 2ఇంక్లైన్ గ్రామపంచాయితీ నుండి గుగులోత్ అరుణ, లక్ష్మీ దేవిపల్లి మండలం అనిశెట్టిపల్లి గ్రామ పంచాయితీ నుండి కొర్సా వీరబాబు, చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామ పంచాయితీ నుండి భూక్యా శాంతిశ్రీ, పాల్వంచ మండలం బిక్కు తండా గ్రామపంచాయితీ నుండి భూక్యా ఝాన్సీ, తవిశెలగూడెం గ్రామ పంచాయితీ నుండి జి రమేష్, సంగెం గ్రామ పంచాయితీ నుండి బానోత్ రవి, ఇల్లందుపాటు గ్రామపంచాయితీ నుండి తేజావత్ లక్ష్మీ లు సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు.

**2ఇంక్లై జిపి, వార్డులు క్లీన్ స్వీప్...**

సుజాతనగర్ మండలం పరిధిలోని 2 ఇంక్లైన్ గ్రామపంచాయితీ సర్పంచ్ స్థానంతో పాటు 8 వార్డుల్లో సిపిఐ బలపరిచిన అభ్యర్థులు ఏకగ్రీవం అయ్యారు. పోటీదారులు తప్పుకోవడంతో సిపిఐ 2 ఇంక్లైన్ గ్రామపంచాయితీలో సంపూర్ణ విజయఖేతాన్ని ఎగురవేసింది. ఏడుగు సర్పంచ్ సభ్యుతో పాటు 8 వార్డులకు చెందిన సభ్యులకు సిపిఐ రాష్టకార్యదర్శి, శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషాలు శుభాకాంక్షలు తెలిపారు.

## శాసన సభ ఎన్నికల ఫలితాలు
# పునరావృతం కావాలి

**- సిపిఐ ప్రజా ప్రతినిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి**
**- అభివృద్ధిని కావాలంటే సిపిఐ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలి**
**- పలు గ్రామాల్లో ఎంఎల్‌ఏ విస్తృత ప్రచారం**




**ప్రజాపక్షం/పాల్వంచ :** గ్రామ పంచాయితీ ఎన్నికలలో శాసన సభ ఎన్నికల ఫలితాలు పునరావృతమయ్యే విధంగా ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు కోరారు. మండల పరిధి నాగారం, రంగాపురం, నాగారం కాలని, తోగ్గూడెం,జగన్నాధపురం, బసవతారక కాలని, లక్ష్మీదేవిపల్లి, కొత్త సూరారం, పాత సూరారం, పాండురంగాపురం తండా, ప్రభాత్‌నగర్ తదితర పంచాయితీలలో మంగళవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం

మిగతా 2లో..

# ముగిసిన ప్రచారం



**-ఇక ప్రలోభాల పర్వం**
**-మద్యం దుకాణాలు బంద్**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి తొలి విడత ప్రచారం మంగళవారం సాయంత్రంతో ముగిసింది. బహిరంగ ప్రచారం ముగియడంతో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రలోభాలకు తెర లేపారు. మొదటి విడతకు సంబంధించి గత వారం రోజులుగా పోటీలో ఉన్న అభ్యర్థులు హోరా హోరీ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తమ గుర్తును ఓటర్లకు చెబుతూ ఓట్లు అభ్యర్థించారు. బహిరంగ ప్రచారం ముగియడంతో ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో అభ్యర్థులు నిమగ్నమయ్యారు. తులమో ఫలమో అప్పజేబుతూ తమకు ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వాలంటూ ఓటర్లను వేడుకుంటున్నారు. కొన్ని గ్రామ పంచాయతీల్లో ఓటుకు రూ. 5వేల చొప్పున కూడా పంచేందుకు అభ్యర్థులు సిద్దమయ్యారన్న చర్చ గ్రామాల్లో సాగుతుంది. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అభ్యర్థులు గెలుపు కోసం వివిధ రూపాల్లో ఓటర్లను తమ వైపుకు

మిగతా 2లో..

# అందరిని కలుపుకుపోతాం




**-అన్ని డివిజన్లను గెలుచుకుంటాం**
**-పనిచేసే వారికి సముచిత స్థానం**
**-మీట్ ది ప్రెస్‌లో**
**కాంగ్రెస్ నగర అధ్యక్షులు దీపక్ చౌదరి**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** పాత కొత్త అనేది ఏమి లేదని పార్టీలో ఉన్న వారందరిని కలుపుకుపోతూ సమన్వయంతో పనిచేస్తానని ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి తెలిపారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్, టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో నాగండ్ల దీపక్ చౌదరి పాల్గొని జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. పాత కొత్త అనే తేడా లేకుండా నాయకులందరిని కలుపుకుని ఖమ్మం నగరంలో కాంగ్రెస్ పార్టీని మహోన్నత శక్తిగా తయారు చేస్తామన్నారు. తాను నగర అధ్యక్షులుగా నియమితులైన తర్వాత ఖమ్మం నగరంలోని పాత తరం, కొత్త తరం నాయకులందరిని కలుస్తూ పార్టీ ఎదుగుదల గురించి చర్చిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ

మిగతా 2లో..

# శాసన సభ ఎన్నికల ఫలితాలు పునరావృతం కావాలి

**(మొదటిపేజీ తరువాయి)**

నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రజలు, అభిమానులు ఎదురేగి స్వాగతం పలికారు. సర్పంచ్, వార్డు సభ్యులు , సిపిఐ నాయకుల సంయుక్త సమావేశంలో పాల్గొన్నారు. సిపిఐ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను మెజారిటీతో గెలిపించాలని, శాసనసభ ఎన్నికల ఫలితాలు పునరావృతమయ్యే విధంగా అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు. గత రెండేండ్ల క్రితం జరిగిన శాసన సభ ఎన్నికల్లో నాపై అభిమానంతో మంచి మెజారిటో గెలిపించారని గుర్తు చేశారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అవినీతికి తావులేకుండా అభివృద్ధి పనులను చేస్తున్నామని చెప్పారు.రెండు సంవత్సరాలుగా ప్రజల, ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా సంవత్సరాలుగా అపరిష్కృతంగా నెలకొన్న సమస్యలను నెరవేర్చామని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మరింత అభివృద్ధి జరగాలంటే సిపిఐ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులు గెలిపించాలని కోరారు. ఓటర్లు ప్రలోభావాలకు లొంగకుండా, విచక్షణతో తమ ఓటును వేసి సమస్యల పరిష్కారానికి బాటలు వేయాలన్నారు. మాయమాటలకు లొంగి ఓటును దుర్వినియోగం చేసుకుంటే అభివృద్ధికి దూరమవుతామని హెచ్చరించారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజా సమస్యల పట్ల పోరాటం చేస్తున్న సిపిఐ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి మరింత అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, సర్పంచ్ అభ్యర్థులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోలింగ్ సిబ్బంది మూడవ దశ
# ర్యాండమైజేషన్ పూర్తి

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లాలో జరిగే మొదటి దశ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుధామరావు తెలిపారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుధామరావు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ఆన్‌లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్బంగా ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ జిల్లాలో మొదటి దశ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే 192 గ్రామ పంచాయతీలకు, 1,740 వార్డులకు, 1,582 బృందాలను ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితులలో వినియోగించుకునేందుకు 20 శాతం సిబ్బందిని రిజర్వులో ఉంచడం జరిగిందన్నారు. 1,899 మంది పోలింగ్ అధికారులు, 2,321 ఓపివోలను ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా మండలాల వారీగా పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందన్నారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బంది కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద ఒక రోజు ముందు నైట్ స్టే చేసేవిధంగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ, సిపివో ఎ. శ్రీనివాస్, డివైఎస్‌వో టి. సునీల్‌రెడ్డి, ఈడిఎం దుర్గాప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అందరిని కలుపుకుపోతాం

**(మొదటిపేజీ తరువాయి)**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్తామని రాబోయే కార్పోరేషన్ ఎన్నికల్లో అన్ని డివిజన్లను కాంగ్రెస్ గెలుచుకునేలా కార్యాచరణ చేపడతామన్నారు. జనాభా పెరుగుతున్న నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ సమస్య కూడా పెరిగిందని ఈ సమస్యను మంత్రి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు డబ్బుల వసూళ్లు అనేది ఆ వాస్తవమని విడతల వారీగా అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు అందించేందుకు కృషి చేస్తామని ఎవరు ఆందోళన చెందవద్దన్నారు. త్వరలోనే ఖమ్మం నగర కమిటీని పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఖమ్మం నగరం శరవేగంగా అభివృద్ధి జరుగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఖమ్మం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు. ఖమ్మం మణిహారంగా తీగల వంతెన, ఖిల్లా రోప్‌వే, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం, మెడికల్ కళాశాలకు నూతన భవన నిర్మాణం జరుగుతుందన్నారు. దేశంలోనే ఆదర్శంగా నిలిచేలా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఆధునీకరణ పనులు జరుగుతున్నాయన్నారు. నిరంతరం సాగునీటి సరఫరాను అందించడంతో పాటు రోడ్డు విస్తరణ, డ్రైనేజీ నిర్మాణం, ఇతర మౌలిక వసతుల కల్పన జరుగుతుందని తప్పకుండా రాబోయే కార్పోరేషన్ ఎన్నికల్లో 100 శాతం అన్ని డివిజన్లను గెలుచుకుంటామన్నారు. తాను ఎన్‌ఎస్‌యుఐ విద్యార్థి సంఘంలో పని చేసినట్లు 2003లో ఖమ్మం టౌన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా, జిల్లా అధికార ప్రతినిధిగా, రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శిగా, ఖమ్మం కార్పోరేటర్‌గా, ఖమ్మం నగర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేశానని ప్రస్తుతం తన సేవలను గుర్తించి ఖమ్మం నగర అధ్యక్షునిగా అవకాశం ఇచ్చిందన్నారు. పార్టీలో పనిచేసే వారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి మహేందర్, యూనియన్ జిల్లా కోశాధికారి శివానంద, జిల్లా ఉపాధ్యక్షులు పి. సత్యనారాయణ, యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, ఎన్. జనార్ధనాచారి, కోశాధికారి ఏలూరి వేణు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం, కోశాధికారి కళ్యాణ్ చక్రవర్తి, పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# తొలివిడత ప్రచారానికి తెర

**- రేపే పోలింగ్, కౌంటింగ్**

**- గెలుపై ఎవరి ధీమా వారిదే**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** తొలివిడత గ్రామపంచాయితీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం నాటితో ప్రచారం ముగిసింది. గత వారం రోజులుగా జిల్లాలోని గ్రామ పంచాయితీల్లో తమను గెలిపించాలంటూ దండాలు పెట్టుకుని తిరిగిన సర్పంచ్, వార్డు సభ్యుల భవితవ్యం గురువారం సాయంత్రానికి తేల నుంది. తొలివిడతలో భద్రాచలం, పినపాక నియోజకవర్గాల పరిధిలోని చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం, బూర్గంపాడు, అశ్వాపురం, మణుగూరు, పినపాక, కరకగూడెం గ్రామ పంచాయితీల్లో ఈనెల 11వ తేది తొలివిడత పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గం. నుండి మధ్యాహ్నం 1 గం. వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనుండగా అదే రోజు ఓట్లు లెక్కించి సాయంత్రానికి ఫలితాలు వెల్లడించనున్నారు.

**గెలుపై ఎవరి ధీమా వారిదే...**

స్థానిక ఎన్నికల్లో గెలుపై ఎవరి ధీమాను వారు వ్యక్తం చేస్తున్నారు. అధికార కాంగ్రెస్‌తో సిపిఐ, ప్రతిపక్ష బిఆర్ఎస్ తో సిపిఎం, గిరిజన సంఘాలు, బిజేపితో తెలుగుదేశం,జనసేన పొత్తు పెట్టుకుని అభ్యర్ధులను బలపరుస్తున్నాయి. కాగా జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు తమకే అధికస్థానాలు దక్కుతాయని గ్లోబెల్ ప్రచారాన్ని ప్రారంభించాయి. క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు బూత్‌లెవల్ పోల్‌ను అంచనా వేస్తూ ఓట్ల శాతాన్ని లెక్కకడుతూ వారికి ఖచ్చితంగా పడే ఓట్లు పోను అంచనా ప్రకారం గెలుపు తీరాలు చేరడానికి ఏ మేరకు ఓట్లను రాబట్టుకోవాలి, అందుకు ఏఏ ఫీట్లు వేయాలనే దానిపై ఆయా పార్టీల నాయకులు, క్యాడర్ చర్చోప చర్చల్లో మునిగి తెలుతున్నాయి. దూర ప్రాంతాల్లో ఉన్న స్థానిక ఓటర్లను కూడా రప్పిస్తున్నారు. కాగా ఓటర్లను ప్రలోబపెట్టేందుకు మద్యం,నగదు పంపిణీ జరిగే అవకాశం ఉండటంతో పోలీసులు పెద్దఎత్తున వార్డుల్లో నిఘా పెడుతున్నారు.

**తప్పని రెబల్స్ బెడద...**

అధికార కాంగ్రెస్ పార్టీలో రెబల్స్ బెడత తీవ్ర తలనొప్పిగా మారింది. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్‌లో మూడ్నాలుగు వర్గాలున్నాయి. నామినేషన్లు వేసే క్రమంలో ఆశ వాహులకు భంగపాటు ఎదురయ్యే ప్రమాదం ఉందని గ్రహించిన చాలా మంది నామినేషన్లు సమర్పించారు. ఆ తర్వాత బుజ్జిగింపులు జరిగినప్పటికీ అక్కడక్కడా రెబల్స్ భరిలోనే ఉన్నారు. ఒకే పార్టీ నుండి ఇద్దరేసి అభ్యర్థులు పోటీలో ఉండటంతో కాంగ్రెస్ ఓట్లు చీలిపోయి ఆ తర్వాతి స్థానంలో ఉండే పార్టీకి అనుకూల వాతావరణం ఏర్పడే ప్రమాదం లేక పోలేదు. మరో ప్రక్క తమకు సీటు రాకుండా ఫలానా వర్గానికి చెందిన వారు అడ్డుకున్నారనే అక్కసుతో ఉన్న వారు వ్యతిరేక ఓటు వేయించడమో, నోటాకు వేయడమో చేస్తానే భయం సొంతగూట్లలో ఉంది. ఇదిలా ఉండగా స్థానిక ఎన్నికలు ఎప్పుడూ అధికార పార్టీకి అనుకూలంగా ఉండటం పరపాటి. కానీ ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితులపై రాజకీయ విశ్లేషకులు పెదవి విరుస్తున్నారు. ఓట్లు వేసేందుకు ఇంకా సమయం ఉండటంతో సమస్యను ఓ కొలిక్కి తెచ్చుకునేందుకు ప్రయత్నాలు జరుగుతాయనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ముగిసిన ప్రచారం

**(మొదటిపేజీ తరువాయి)**

తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. గ్రామ పంచాయతీల్లో ఓటు ఉండి ఇతర ప్రాంతాల్లో ఉన్న వారిని ఓటు వేసేందుకు తీసుకు వచ్చేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న వారిని ఫోన్ ద్వారా సంప్రదింపులు చేస్తున్నారు. ప్రయాణ ఖర్చులను కూడా భరించేందుకు సిద్ధమయ్యారు. అధికార పార్టీ, ప్రతిపక్ష అనే తేడా లేకుండా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. మొదటి విడతలో డిసెంబర్ 11న ఏడు మండలాల పరిధిలోని 172 గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాలతో పాటు 1415 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల సందర్బంగా మంగళవారం సాయంత్రం నుంచి శుక్రవారం ఉదయం వరకు పోలింగ్ జరిగే మండలాల్లో మద్యం దుకాణాలు (వైన్స్) బార్ షాపులను మూసివేయనున్నారు. ఎన్నికల సందర్బంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామాల్లో పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

**మొదటి దశ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్**

జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొదటి విడత డిసెంబర్ 11న ఏడు మండలాల పరిధిలోని 172 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, 1415 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ డిసెంబర్ 11న ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరుగుతుందని మధ్యాహ్నం రెండు గంటల నుంచి లెక్కింపు ఉంటుందని తెలిపారు. మొదటి విడత ఎన్నికల్లో మొత్తం 2,41,137 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. మొదటి దశ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 2089 బ్యాలెట్ బాక్స్‌లను అందుబాటులో ఉంచామని, 1899 పోలింగ్ అధికారులు, 2321 ఇతర పోలింగ్ అధికారులను నియమించామన్నారు. ఏడు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. లెక్కింపు కేంద్రాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో 36 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లను గుర్తించామని, 360 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని, 162 సెన్సిటివ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రశాంత, స్వేచ్ఛా, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని తెలిపారు.

# పోలింగ్ మరుసటి రోజు ఆన్‌డ్యూటీ సౌకర్యం కల్పించాలి



**ప్రజాపక్షం/ఏన్కూరు :** ఎన్నికల విధుల కేటాయింపులో పారదర్శకత లోపించిందని కొందరికి మూడు విడతలలో డ్యూటీలు మరికొందరికి డ్యూటీ లే వేయలేదని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వర రావు ఆవేదన వ్యక్తం చేశారు. మండల అధ్యక్షులు బి.రాంచందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి డిఎస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల డ్యూటీల కేటాయింపుల్లో చిత్ర విచిత్రాలు చోటు చేసుకున్నాయన్నారు. ఇష్టారాజ్యంగా అధికారులు డ్యూ టీలు వేశారని, కొందరికి రెండు విడతలు మరికొందరికి మూడు విడతల డ్యూటీలు వేశారన్నారు. అలాగే మరికొందరికి డ్యూటీ లే కేటాయించలేదన్నారు. అసలు డ్యూటీలు కేటాయించకపోవడంలో ఆంత ర్యం ఏమిటో అర్థం కావటం లేదని వారు వాపోయారు. అధికారులు ఇష్టారీతిన డ్యూటీలు కేటాయించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మూడు విడతల డ్యూటీలు పడ్డవారికి ఒక విడత డ్యూటీ రద్దుచేసి, అసలు డ్యూటీ పడని వారికి, ఒక విడత డ్యూటీ పడ్డవారికి కేటాయించాలన్నారు. ఎన్నికలు పూర్తిచేసుకుని సుదూర ప్రాంతాల నుండి అర్ధరాత్రి తర్వాత స్వస్థలాలకు చేరుకునే అవకాశం ఉన్నందున పోలింగ్ మరుసటి రోజు ఓ.డి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.సింగ్యా, వి.రమేష్, కే.శ్యామల, ఏ.సుస్మిత, మూడ్ పుల్లయ్య, జె.పుల్లయ్య, శ్రీదేవి, శంకర్ రావు, రాఘవరావు, యం.నాగేశ్వరరావు, శ్యాంకుమార్, నరసింహారావు, జె.నాగేశ్వరరావు, హరియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితురాలికి అండగా పూర్వ విద్యార్థులు



**ప్రజాపక్షం/పెనుబల్లి:** గత కొంత కాలంగా అనారోగ్యంతో పాటు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న స్నేహితురాలికి వి.యం.బంజర్ జడ్.పి.యస్.యస్. 19962001 వరకు కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు 28000/ రూపాయల నగదుని తమతో పాటు 7వ తరగతి వరకు చదివిన శివ పార్వతి అనే స్నేహితురాలికి అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శబరి, అస్మా, భూక్యా. తరుణ్ , బానోత్.కృష్ణ , ఎస్‌కె.మీరా, పామర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ధాన్యం కేటాయింపుకు బ్యాంక్ గ్యారెంటీ తప్పనిసరి




**-అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లాలోని రైస్ మిల్లర్లకు వరి ధాన్యం కేటాయింపు చేసేందుకు బ్యాంకు గ్యారెంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ చూపించడం తప్పనిసరి అని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో రైస్ మిల్లర్లతో ధాన్యం కేటాయింపు, బ్యాంక్ గ్యారెంటీ, పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి సమీక్షించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మిల్లులకు సరఫరా చేసే ధాన్యానికి బ్యాంక్ గ్యారెంటీ, సెక్యూరిటీ డిపాజిట్ తప్పనిసరి అన్నారు. రైస్‌మిల్లులు అందజేసే బ్యాంక్ గ్యారెంటీ ఆధారంగా కేటాయింపులు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. యాసంగి 2024 25 పంటకు సంబంధించి డిసెంబర్ ఎనిమిది వరకు జిల్లాలో పెండింగ్ ఉన్న 12 శాతం సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో యాసంగి సీజన్‌కు సంబంధించి 107676 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ రైస్ డెలివరీ లక్ష్యానికి గాను ఇప్పటి వరకు 95,100 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేశారని, పెండింగ్ 12,576 మెట్రిక్ టన్నులు పూర్తి చేయాలన్నారు. అనంతరం రైస్‌మిల్లుల వారిగా పెండింగ్ ఉన్న సిఎంఆర్ రైస్ డెలివరీ, బ్యాంక్ గ్యారెంటీపై సమీక్షించారు. వెంటనే బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలని, పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి చందన్‌కుమార్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, మిల్లర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఓటర్లను ప్రలోభాలకు గురిచేయవద్దు



**- రాజకీయ నాయకులు, అభ్యర్థులతో అవగాహన సదస్సులో సిపి**



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దని...నియమనిబంధనలకు అనుగుణంగా వ్యవహరించకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ హెచ్చరించారు. మంగళవారం ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని నాయుడుపేట బైపాస్‌లో గల రాంలీల ఫంక్షన్‌హాల్‌లో ఖమ్మంరూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రాజకీయనాయకులు, అభ్యర్థులతో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సమన్వయం పాటించాలన్నారు. గ్రామాల్లో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉండే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు గౌరవించి పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతాయన్నారు. ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసులు సూచనలు పాటించాలని లేని పక్షంలో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికలు ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు సమావేశాలకు అనుమతి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైని డిప్యూటీ కలెక్టర్ ఎం.అపూర్వ, ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయబాబు, ఏసీపీ తిరుపతిరెడ్డి, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, తహాశీల్దార్ రాంప్రసాద్, ఎంపిడీఓ రవికుమార్, సిఐ ముష్కరాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు

**-కార్మిక శాఖ డిప్యూటీ లేబర్ కమిషనర్**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికలు జరుగుతున్న పంచాయతీల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆఫీసులు, షాపులు, వాణిజ్య సంస్థలు, ఇతర పరిశ్రమల యజమానులు తమ ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని కార్మిక శాఖ డిప్యూటీ లేబర్ కమిషనర్ విజయ్ భాస్కర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు ఆయా సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు సెలవుతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆయన తెలిపారు. ఈనెల 11న తొలి దశ ఎన్నికలు జరుగుతున్న కొణిజర్ల, రఘునాథపాలెం, వైరా, బోనకల్, చింతకాని, మధిర, ఎర్రుపాలెం మండలాల్లో విధిగా ఆయా సంస్థల నిర్వాహకులు తమ కార్మికులకు, సిబ్బందికి సెలవు ఇవ్వాలని డిసిఎల్ సూచించారు. అదేవిధంగా 14న రెండవ దశ ఎన్నికలు జరుగనున్న కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాల్లోని సంస్థలు కూడా తమ వద్ద పనిచేసే వారికి సెలవు ఇచ్చే అంశాన్ని విధిగా పాటించాలన్నారు. ఈనెల 17న తుది దశ ఎన్నికలు జరగనున్న ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ, వేంసూరు, సింగరేణి (కారేపల్లి) మండలాల్లోని వివిధ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు, ఉద్యోగులకు సెలవు ఇచ్చి వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు సహకరించాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకున్న ఉద్యోగులకు ఏవిధంగానూ జీతం కట్ చేయరాదన్నారు. ఉద్యోగుల ఓటు హక్కు వినియోగానికి ఆటంకం కలిగించినా, సెలవు, సమయం ఇవ్వకపోయినా ఫిర్యాదు అందితే సంబంధిత సంస్థలపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని విజయ్‌భాస్కర్‌రెడ్డి హెచ్చరించారు.

# శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి



**- కల్లూరు ఐపిఎస్ వసుంధర యాదవ్**



**ప్రజాపక్షం/ మధిర :** గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కల్లూరు ఐపిఎస్ వసుంధర యాదవ్ కోరారు. మంగళవారం మధిర మండలం దెందుకూరు గ్రామంలో మధిర రూరల్ సిఐ డి.మధు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు హక్కు చాలా విలువైందని, ప్రలోభాలకు ఒత్తిడిలకు లోను కాకుండా ప్రజలు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధన మేరకు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రచారాలు నిర్వహించుకోవాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నిబంధనల మేరకు రూ.50వేలకు మించి నగదును వెంట తీసుకు రాకూడదదని, ప్రచారం సందర్భంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు వ్యక్తిగత విమర్శలు అభ్యర్థులు చేయరాదని అన్నారు. పోలింగ్ సమయంలో పోలింగ్ బూత్ ప్రాంతాల్లో ఎటువంటి ప్రచారాలు నిర్వహించరాదని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ అనంతరం ఓట్ల లెక్కింపును నిర్వహించి ఫలితాలు ప్రకటించిన తర్వాత గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని తెలిపారు. శాంతియుత వాతావరణాన్ని అమలు చేస్తూ ఎన్నికలు విజయవంతం అయ్యేలా రాజకీయ పక్షాలు పోటీ చేస్తున్న అభ్యర్థులు వ్యవహరించాలని, దీని కోసం అధికారులు పోలీస్ యంత్రాంగం చేపట్టే చర్యలకు అందరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన కలెక్టర్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆవిష్కరించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా॥ పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# పనిచేసే వారిని గెలిపించండి

**-పువ్వాడ నగర్‌లో సిపిఐ నాయకుల ప్రచారం**



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే వారిని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిపించాలని సిపిఐ ఖమ్మం నియోజక వర్గ కార్యదర్శి ఎస్‌కె జానిమియా పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని పువ్వాడ ఉదయ్‌నగర్‌లో సిపిఐ అభ్యర్థి బి. వెంకటేశ్వర్లు విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జానిమియా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాడే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన కోరారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పనిచేసేది కమ్యూనిస్టులేనన్నారు. ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. పని చేసే వారిని గుర్తించి వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, వన్‌టౌన్ కార్యదర్శి వరద నర్సింహారావు, మేరీ వినోద, సామ్రాజ్యం, సత్యావతి, చాంద్బి, భవాని, స్వాతి, అనూష తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ మధిర :** ఏఐసిసి ముఖ్య నాయకురాలు, ఎంపి సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షులు మిర్యాల రమణగుప్తా ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అండగా దేశ ప్రజాస్వామ్య విలువలకు, అంచలంచల కట్టుబాటుతో సేవలందిస్తున్న భారత రాజకీయాల్లో అత్యున్నత స్థానాన్ని సంపాదించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియాగాంధీ దేశ ఐక్యత, సామరస్యానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. ఆమె నాయకత్వం అనేక తరాలకు ప్రేరణగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ వెంకటరమణనాయక్, మండల ఐఎన్టీయూసి అధ్యక్షులు కోరంపల్లి చంటి, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్.జహంగీర్, పట్టణ బిసిసెల్ అధ్యక్షులు బిట్రా ఉందదయ్య, కాంగ్రెస్ నాయకులు మొండితోక సుధాకర్, చేకూరి నాగార్జున, డివిజన్ కమిటీ అధ్యక్షులు బొల్లెద్దు రాజేంద్ర, కోట నాగరాజు, నాగబోయిన రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విజయ్ దీవస్ కార్యక్రమం



**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు ఆధ్వర్యంలో విజయ్‌దీవస్ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. విజయదీవస్ సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయం నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు బెలూన్లతో ఘనంగా మోటార్ సైకిల్ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆతర్వాత తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి బెలూన్లు ఎగరవేసి ఆనాటి విజయోత్సవాన్ని గుర్తు చేసుకుంటూ బిఆర్ఎస్ శ్రేణులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమల్‌రాజు మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర గతిని మార్చిన కెసిఆర్ దీక్ష తెలంగాణ రాష్ట్ర అవతరణకు నాంది పలికిందని, సఫల దీక్ష ఆత్మ గౌరవ జ్యోతి వెలిగిన రోజు తెలంగాణ ప్రజల ఆత్మవిశ్వాసం ఆకాశాన్ని అందిన రోజు విజయ్ దీవస్ అని పేర్కొన్నారు. కెసిఆర్ తెలంగాణ కోసం తమ ప్రాణాన్ని లెక్క చేయకుండా చేసిన పోరాట ఫలితంగా ఆ నాటి కేంద్రం ప్రభుత్వం దిగి వచ్చి తెలంగాణను ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, వైవి.అప్పారావు, డోకుపర్తి సత్యంబాబు, వంకాయలపాటి నాగేశ్వరరావు, సూర్యదేవర శ్రీనివాసరావు, భువనగిరి నారాయణరావు, కోపెలవాయి జగన్మోహన్‌రావు, పరిశ శ్రీనివాసరావు, చీదిరాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రంగంబంజర గ్రామ పంచాయతీ ఏకగ్రీవం

**- కాంగ్రెస్‌కు సర్పంచ్, బిఆర్ఎస్‌కు ఉపసర్పంచ్**



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలంలోని రంగం బంజర గ్రామపంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవమైంది. కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీల నాయకులు సమన్వయంతో మాట్లాడుకుని ఓ నిర్ణయానికి వచ్చి ఏకగ్రీవం చేసుకున్నారు. కాంగ్రెస్ సర్పంచ్‌గా దేవరపల్లి శ్రీనివాస రావుకు, బిఆర్ఎస్ పార్టీకి ఉపసర్పంచ్‌గా బొల్లిగర్ల కృష్ణ పదవిని ఏకగ్రీవం చేసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో ఎనిమిది వార్డులు ఉండటంతో కాంగ్రెస్ పార్టీకి నాలుగు, బిఆర్ఎస్ పార్టీకి నాలుగు వార్డులు ఏకగ్రీవమయ్యారు. గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీల నాయకులు సమన్వయంతో వ్యవహరించి ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఏకగ్రీవం అయితే గ్రామాభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు వచ్చే అవకాశం ఉండటంలో వాటిని సద్వినియోగం చేసుకునేందుకు ఇరు పార్టీల నాయకులు మాట్లాడుకుని ఒప్పందానికి వచ్చి ఏకగ్రీవం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలి



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** డిసెంబర్ 14న జరిగే రెండో విడత స్థానిక సంస్థల గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోటీల్లో ఉన్న సర్పంచ్, వార్డు సభ్యులు అంతా పోలీసులకు అధికారులకు సహకరించి ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ అన్నారు. మండల పరిధిలోని కేశవాపురం క్రాస్ రోడ్డులో అనూష ఫంక్షన్ హాల్‌లో ఖమ్మం రూరల్ ఎసిపి తిరుపతిరెడ్డి, కూసుమంచి సిఐ సంజీవ్, స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్, సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులు పోటీలో ఉన్న సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మండలంలో డిసెంబర్ 14న జరిగే సర్పంచ్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు, ఘర్షణలకు పాల్పడవద్దని, పోలీస్ నియమ నిబంధనలను పాటిస్తూ ప్రతిఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆయన అన్నారు. పోలింగ్ స్టేషన్ వద్ద ప్రతిఒక్కరూ పోలీస్ వారికి సహకరించాలని ఎవరైనా అతిక్రమించి గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతిఒక్కరూ ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ప్రత్యేకాధికారి రమేష్, తహశీల్దార్ లూథర్‌విల్సన్, ఎంపిడిఓ సిలార్‌సాహెబ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తపాలెం గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..

**కాంగ్రెస్ అభ్యర్థి జానకి శివయ్య**



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జానకి శివయ్య సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సహకారంతో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేస్తానని, ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. అదేవిధంగా గ్రామంలో ఎక్కువ మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని, గ్రామంలో సిసి రోడ్లు, వీధిలైట్లు, శానిటేషన్, డ్రైనేజి సౌకర్యం, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున భట్టివిక్రమార్క ఆశీస్సులతో అత్యధిక మెజార్టీతో ప్రజలు గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**-మణుగూరు సిఐ పి. నాగబాబు**

**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు మండల పరిధిలో 14 గ్రామపంచాయతీలలో ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం 5:00 గంటలతో ముగుస్తున్న నేపథ్యంలో మణుగూరు సిఐ పి. నాగబాబు కొన్ని నియమ నిబంధనలు జారీచేశారు. ప్రచారం ముగిసిన తరువాత ఎలాంటి క్యాన్‌వాసింగ్, ర్యాలీలు, సభలు, సోషల్ మీడియా ద్వారా ప్రచారం, ఇతర ఎన్నికల సంబంధిత కార్యక్రమాలు కూడా నిర్వహించడం ఎంసిసి కోడ్ ఉల్లంఘనగా పరిగణించబడుతుందని తెలిపారు. అలాగే వాహనాల, మైక్ అనుమతులు కూడా ఈరోజు నిర్ణయించిన 11:00 గంటల సమయంతోనే ముగుస్తాయి అన్నారు. ఆ సమయం అనంతరం ఈ అనుమతులను ఉపయోగించడం ఎంసిసి నిబంధనల ఉల్లంఘన నేరమే అన్నారు. ఓటింగ్ జరుగు సమయంలో, కౌంటింగ్ జరుగు ప్రదేశంలో పోలింగ్ కేంద్రం చుట్టూ ఎవరూ కూడా గుమ్మికూడి ఉండరాదని సూచించారు. గెలిచిన అభ్యర్థులు ర్యాలీలు, తీయడం గాని క్రాకర్స్ కాల్చడం ఎంసిసి కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుంది కావున పై విషయాలు గమనించి మణుగూరు గ్రామపంచాయతీ ల ప్రజలు శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకోగలరని సిఐ విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్**





**ప్రజాపక్షం/ బోనకల్ :** పంచాయతీ ఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ సంబంధిత అధికారులకు సూచించారు. డిసెంబర్ 11న మొదటి విడతలో నిర్వహించే పంచాయతీ ఎన్నికల సందర్భంగా చింతకాని, బోనకల్ మండలాల్లో జిల్లా కలెక్టర్ మంగళవారం పర్యటించి ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ, కేంద్రా ఏర్పాట్లను తనిఖీ చేశారు. చింతకానిలోని ప్రభుత్వ పాఠశాల, బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ పోలింగ్ సామాగ్రిని, పోస్టర్ బ్యాలెట్ పత్రాలను పూర్తి సామాగ్రి ఉందో లేదో ఎలా సరిచూసుకోవడం, బ్యాలెట్ బాక్స్, ఓటర్ లిస్టు బ్యాలెట్ పేపర్స్ చెక్ చేసుకోవడం, పోలింగ్ రోజున ఉదయాన్నే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్దకు చేరుకునే విధంగా వాహనాల ఏర్పాటుకు రూట్ ఆఫీసర్లు బాధ్యత వహించాలని తదితర సూచనలు, సలహాలు అధికారులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిటర్నింగ్ అధికారులు నవీన్‌బాబు, కె.విజయభాస్కర్‌రెడ్డి, చింతకాని, బోనకల్ తహశీల్దార్లు పద్మ, ఎంపిడిఓలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికలకు ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలి

**సర్పంచ్ అభ్యర్థుల అవగాహన సమావేశంలో ఎస్డీపీఓ మణుగూరు వి.రవీందర్ రెడ్డి**



**ప్రజాపక్షం/కరకగూడెం :** స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో జరిపేలా ప్రతి ఒక్కరు తమ తోడ్పాటునందించాలని మణుగూరు ఎస్డీపీఓ మణుగూరు వి.రవీందర్ రెడ్డి, ఏడూళ్ళ బయ్యారం సిఐ వి. వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కరకగూడెం మండలం లోని పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థులు అందరితో రాబోయే గ్రామ పంచాయతీ ఎలక్షన్ దృష్టిలో పెట్టుకొని సమావేశం నిర్వహించి అభ్యర్థులకు గ్రామ ప్రజలకు తగు సూచనలు చేయడం జరిగింది. గ్రామస్తులు అందరూ కూడా ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో జరగటానికి ప్రతి ఒక్కరు తమ తోడ్పాటు అందించాలన్నారు. ఎవరు కూడా అనవసరం గా గొడవలు పెట్టుకోవడం ఒకరిని ఒకరు దుషించుకోవడం లాంటివి చేయకూడదు అన్నారు. అలా ఎవరు అయినా పాల్పడితే వారి పై చట్ట పరంగా చర్యలు తీసుకోపడతాయని హెచ్చరించారు. ఎన్నికలు రోజున ఎలాంటి విజయోత్సవ ర్యాలీ లు కానీ చేయకూడదని, అలా ఎవరు చేసినట్లయితే వారి పై చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయి అన్నారు. ఎవరు అయినా పోటీ చేసే అభ్యర్థులు ఓటర్లు పట్ల బెదిరింపులు కు పాల్పడిన వారిని ప్రలోభ పెట్టిన వారి పై చట్ట పరంగా చర్యలు తీసుకో బడతాయి అన్నారు. పోలింగ్ కేంద్రాలు వద్ద కానీ, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ఎవరు అయినా అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నిస్తే వారిని ఎట్టి పరిస్థితులు ఉపేక్షించిది లేదని, వారి పై చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయి అని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలు వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సీఆర్‌పిసి) ఎవరు కూడా గుంపులు గా నిలబడవద్దని సూచించారు. ఇట్టి విషయాలను అన్నింటిని కరకగూడెం లోని ఓటర్లు, అభ్యర్థులు గుర్తుంచుకొని అందరూ కూడా పోలీస్ వారికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం ఎస్సై పివిఎన్. రావు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, పోటీ చేస్తున్న అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి వైపే తీర్థాల ప్రజల చూపు..!

**- బిఆర్ఎస్ హయాంలో తీరుమారిన తీర్థాల బలంతో**
**- ప్రశంసనీయంగా మారిన మాజీ సర్పంచ్ బాలు సేవలు**
**- ప్రజల ఆదరణతో ముమ్మరంగా సాగుతున్న ప్రచారం**
**- ప్రజల నుండి పన్ను వసూళ్లు చేయను: సర్పంచ్ అభ్యర్థి శైలజశివశంకర్**





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మంరూరల్ మండలంలోని తీర్థాల గ్రామం అంటే గుర్తుకు వచ్చేది ప్రతి ఏటా నిర్వహించే సంగమేశ్వరుని జాతర...కానీ ఇప్పుడు అదే పేరు చెబితే అభివృద్ధి అనే ఒక్క మాట వినిపిస్తుంది. అది ఎలా? అంటారా? బిఆర్ఎస్ ప్రభుత్వంలో యువ సర్పంచ్‌గా తేజావత్ బాలకృష్ణ ఎన్నికైన నాటి నుంచి మారిన తీర్థాల తీరుతో. అది నాడు నిర్వహించిన 30రోజుల ప్రణాళికలోను చేపట్టిన అభివృద్ధి పనులతో బహిర్గతం అయ్యింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో ఉత్తమ సర్పంచ్ అవార్డును సైతం అందుకున్నారు. ఈ నేపథ్యంలో అప్పటి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆశీస్సులతో రెండుకోట్లతో సీసీరోడ్లు, పల్లె దావఖాన, ఆలయ ప్రాంగాణంలో సెంట్రల్ లైట్స్ ఏర్పాటయయ్యాయి. ఇందులో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్..ఎంపిపి ఉమా చూపిన తోడ్పాటుతో నిధుల వరద పారింది. అవే ఇప్పుడు టీడీపీ పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి భూక్యా శైలజశివశంకర్‌కు బలమయ్యాయి. ప్రజల ఆదరణతో ముమ్మరంగా సాగుతున్న ప్రచారజోరు గెలుపు ధీమాను ప్రస్ఫుటితం చేస్తుంది.

**ఆశీర్వదిస్తే సమస్యలన్ని పరిష్కరిస్తా...**

తీర్థాల గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా నన్ను గెలిపిస్తే తీర్థాలలోని సమస్యలన్నింటి పరిష్కారం చేస్తాను సర్పంచ్ అభ్యర్థి భూక్యా శైలజశివశంకర్ హామీ ఇస్తున్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు తప్ప..అటు తర్వాత మంత్రి, అధికారుల ద్వారా గ్రామాన్ని అభివృద్ధి వైపుల పరుగులు పెట్టిస్తా. అర్హులైన ప్రతి ఒక్కరికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో మాట్లాడి ఇల్లు కట్టిస్తాను. ప్రధానంగా ఉన్న వాటర్‌ప్లాంట్ సమస్యను పరిష్కారం చేసి మంచి నీటి సౌకర్యం కల్పిస్తాను. వేలం పాటపేరుతో చేసిన తప్పుడు వ్యవహారాన్ని సరిదిద్ది ఉచితంగా ప్రజలకు నీరు అందేలా చూస్తాను. కామంచికల్ మెయిన్‌రోడ్డులో వాకింగ్ ట్రాక్, ఓపెన్‌జిమ్ ఏర్పాటయ్యేలా కృషి చేస్తాను. పెండింగ్‌లో ఉన్న రామాలయం గుడిని పూర్తి చేసి, భూక్యా కుటుంబాల కుల దేవత గుడిని నిర్మాణం చేస్తాను. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం గ్రంథాలయం కట్టించడంతో పాటు స్కూల్ చిన్నారుల కోసం ప్లేగ్రౌండ్ ఏర్పాటుకు కృషి చేస్తాను. వర్షం వచ్చిన ప్రతి సారీ బురదమయవుతున్న తీర్థాల నుండి మంగళగూడెం రోడ్డు పక్కన గల సైడ్ డ్రైనేజ్‌కి మోక్షం కల్పిస్తాను. ధరావత్ బజారుకు ఏర్పడుతున్న నీటి సమస్యకు బావి నుండి పైప్‌లైన్ ద్వారా నీటి సరఫరాను కల్పిస్తాను. అలాగే ఎస్‌టీ కాలనీలలోని స్థలాల ప్రజలకు నీటి సమస్యకు పరిష్కారం దొరకుతుంది. ఇలా మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్రజల నుంచి ప్రస్థుల పన్ను, పాత పన్ను వసూళ్లు చేయనని హామీ ఇస్తున్నాను. తీర్థాల ప్రజలు ఫంక్షన్లు చేసుకునేందుకు ఫంక్షన్‌హాల్‌ని సైతం నిర్మాణం చేస్తాను. పొలాలకు లింకు రోడ్లు, సీసీరోడ్ల నిర్మాణ బాధ్యతనాదే.

# మరో రెండు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం





**ప్రజాపక్షం/ఏన్కూరు :** మండల పరిధిలోని హిమాంనగర్, జన్నారం ఎస్టీ కాలనీ గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మంగళవారం అధికారులు తెలిపారు. హిమామ్ నగర్ పంచాయతీ నుంచి సర్పంచ్ స్థానానికి 3 నామినేషన్ దాఖలు అయ్యాయి. జన్నారం ఎస్టి కాలనీ పంచాయతీకి గాను ఇద్దరు నామినేషన్ వేగా ఒకరు విత్ డ్రా చేసుకోగా ఆ పంచాయతీకి పోటీ చేసిన బానోత్ మనీ అయ్యారు. మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ చివరి రోజు నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో మిగిలిన అభ్యర్థులు నామినేషన్ చేయడంతో లకావత్ సరోజ, బానోత్ మణి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ధ్రువీకరించారు. దీంతోపాటు హిమాంనగర్ పంచాయతీలోని వార్డు సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జన్నారం ఎస్టీ కాలనీలో 8 వార్డులకు గాను 7 వార్డు లు ఏకగ్రీవం కాగా ఒక వార్డుకు ఎన్నికలు జరగనున్నాయి. ఇదిలా ఉండగా గంగానాచారం గ్రామ పంచాయతీ ఏకగ్రీవం కాగా మండలంలో రెండు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. మొత్తం 19 పంచాయతీలకు 54 మంది సర్పంచ్ అభ్యర్థులకు ఎన్నికలు జరగనున్నాయి.128 వార్డులకు అధికారులు ఎన్నికలు నిర్వహించనున్నారు.

# మండలంలో మూడు పంచాయతీలు ఏకగ్రీవం

**-ఆరు పంచాయితీల్లో కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్**
**-ఆరు పంచాయతీల్లో బీజేపీ అభ్యర్థులు పోటీ**
**-నాలుగు పంచాయతీల్లో కాంగ్రెస్‌కు రెబల్స్ తో పోటీ**
**-ఒక పంచాయతీలో టిడిపితో పోటీ**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి మండలంలోని 21 పంచాయతీలకు గానూ మూడు పంచాయితీలు కాంగ్రెస్ కు ఏకగ్రీవమయ్యాయి. 6 పంచాయతీల్లో కాంగ్రెస్ వర్సెస్ టిఆర్ఎస్ మధ్య పోటీ ఉండగా, మరో ఆరు పంచాయతీల్లో బీజేపీ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఒక పంచాయతీలో టీడీపీ అభ్యర్థి పోటీలో ఉన్నారు. నాలుగు పంచాయతీల్లో కాంగ్రెస్ అభ్యర్థులు రెబల్స్ తో పోటీ పడాల్సి వస్తుంది. ఏకగ్రీవమైన పంచాయితీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. రామగోవిందపురం, రామానగరం, నారాయణపురం, పంచాయితీలు కాంగ్రెస్ వశమయ్యా యి.. బేతుపల్లిలో కాంగ్రెస్, కాంగ్రెస్ రెబల్ మధ్య ఎన్నిక జరగనున్నది. తుంబురులోనూ కాంగ్రెస్, కాంగ్రెస్ రెబల్ నడుమ యుద్ధం జరగనున్నది. గంగారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నడుమ, పాకలగూడెంలోనూ ఈ రెండు పార్టీల అభ్యర్థులే ఢీకొంటున్నారు. సిద్ధారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, స్వతంత్ర అభ్యర్థి పోటీ పడుతున్నారు. సదాశివుని పేటలోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్ తో పాటు కాంగ్రెస్ రెబల్ కూడా పోటీలో ఉన్నారు.. గౌరిగూడెంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నడుమ పోటీ జరగనున్నది. కొత్తూరులో కాంగ్రెస్ బీఆర్ఎస్, చెరుకుపల్లిలో కాంగ్రెస్, కాంగ్రెస్ రెబల్ మధ్య పోటీ జరగనున్నది. గిరిజన గ్రామం యాతాల కుంటలోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్ ఢీకొంటున్నాయి. బుగ్గపాడు లోనూ ఇదే పరిస్థితి ఏర్పడింది. రేగళ్లపాడులో సిపిఐ ఎంఎల్, బీఆర్ఎస్ నడుమ పోటీ జరగనున్నది. కాకర్లపల్లిలోనూ కాంగ్రెస్. కాంగ్రెస్ రెబల్ పోటీ పడుతున్నాయి. కిష్టాపురంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, రేజర్లలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పోటీ పడుతున్నాయి. కిష్టారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, టిడిపి, స్వతంత్ర అభ్యర్థి పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 17న సాగే పంచాయతీ ఎన్నికలు ఆసక్తికరంగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు.

# ప్రతిష్టాత్మకంగా సమితి సింగారం పంచాయతీ




**ప్రజాపక్షం/మణుగూరు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం పరిధిలోని సమితి సింగారం గ్రామపంచాయతీలో సర్పంచ్ ఎన్నికలు రాజకీయంగా అత్యంత ఆసక్తికరంగా మారాయి. గ్రామస్థాయి ఎన్నిక అయినప్పటికీ నియోజకవర్గ స్థాయి నేతలు నేరుగా రంగంలోకి దిగడంతో ఈపోరు ఇప్పుడు జిల్లావ్యాప్తంగా చర్చకు దారి తీసింది.

**వేడెక్కుతున్న పంచాయతీ రాజకీయం....**

సమితి సింగారం పంచాయతీలో ప్రస్తుతం రాజకీయ వాతావరణం పూర్తిగా వేడెక్కిపోయింది. ప్రచారం తారస్థాయికి చేరడంతో గ్రామమంతా పోస్టర్లు, ఫ్లెక్సీలు, ద్విచక్ర వాహనాల ర్యాలీలతో హోరెత్తుతోంది.ఇక్కడి పోరు "డి అంటే డి నువ్వా నేనా" అన్నట్టుగా సాగుతోంది. ఎవరు గెలుస్తారు? ప్రజల నాడి ఎటువైపు తిరుగుతోంది? అన్న ప్రశ్నలు ప్రతి ఇంటిలో , ఏ ముగ్గురు వ్యక్తులు మాట్లాడుకున్న పెద్ద చర్చగా మారాయి.

**త్రిముఖ పోటీగా మారిన రాజకీయ సమరం...**

ఈ ఎన్నికలో పంచాయతీ పోరు నిజంగా త్రిముఖంగా మారింది. ఒక వైపు పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,మరో వైపు మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు, ఇంకోవైపు స్థానిక రాజకీయ బలంగా భావిస్తున్న తుళ్లూరు బ్రహ్మన్న వర్గాలు తెరవెనుక నుంచి పోటీకి మద్దతు ఇస్తుండటంతో రాజకీయ పంతాలు మరింత పెరిగాయి.

**ప్రజల తీర్పు ఎటు?**

రెండు పర్యాయాలు సర్పంచ్‌గా పనిచేసిన బచ్చల భారతికే ప్రజలు మరోసారి పట్టం కడతారా? లేక "మాజీ సర్పంచు వద్దు" అనే సెంటిమెంట్‌ను పక్కనపెట్టి అధికార పార్టీ మద్దతుతో ఉన్న అభ్యర్థి కి ఆదరిస్తారా లేక బీఆర్ఎస్ అభ్యర్థికి ప్రజలు ఆశీర్వదిస్తారా?లేదంటే కొత్త ముఖాన్ని ప్రోత్సహించి పూర్తిగా భిన్నమైన తీర్పు ఇస్తారా? ఈ ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలంటే ఎన్నికల ఫలితం వచ్చే వరకూ వేచి చూడాల్సిందే. అయితే ఒక విషయం మాత్రం స్పష్టంగా చెప్పవచ్చు. సమితి సింగారం పంచాయతీ సర్పంచ్ ఎన్నిక ఈసారి సాధారణ ఎన్నిక కాదని, రాజకీయంగా అత్యంత ప్రతిష్టాత్మక పోరుగా నిలిచిందని తెలుస్తుంది.

# ఏకగ్రీవాన్ని ఒప్పుకోని సిపిఎం..!

**గుండెపుడి పంచాయతీలో ఒంటరి పోరు**



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** మండల పరిధిలోని గుండెపుడి గ్రామపంచాయతీకి ఓ ప్రత్యేకత వుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 4 సార్లు పంచాయతీ సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, జడ్పిటిసిగా గెలుపొందిన సిపిఎం పార్టీ మరొక్కసారి గుండెపుడి గ్రామపంచాయతీలో సిపిఎం పార్టీ గెలుపు కోసం అహర్నిశలు ప్రయత్నం చేస్తుంది. గుండెపుడి రామచంద్రాపురం వీరభద్రపురం మూడు గ్రామాలలో 1,950 ఓట్లు కలిగి గుండెపుడి పంచాయతీలో ఈసారి అధికార కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవాలకు ప్రతిపాదనలు పెట్టినప్పుడు ఏకగ్రీవాలు వద్దు ప్రజలకు బ్యాలెట్ ల ద్వారానే ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారానే నిజమైన అభివృద్ధి జరుగుతుందని ఆ దిశగా ప్రయత్నాలు చేస్తూ గుండెపుడి సిపిఎం అభ్యర్థిని కామ్రేడ్ బానోత్ వసంత బరిలో నిలిచి గ్రామాలలో ఇప్పటినుంచే సిపిఎం గెలుపు దిశగా ప్రయత్నం చేస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ, టీడీపీ, సిపిఐ, బిఆర్ఎస్, సిపిఐ ఎంఎల్ ప్రజాపందా పార్టీలు పొత్తులతో ఉన్నప్పటికీ సిపిఎం ఒంటరిగా పోటీ చేస్తున్న సందర్భం ఈ పంచాయతీలో కనిపిస్తుంది. గుండెపుడి గ్రామపంచాయతీలో సిపిఎం ప్రజల పట్ల ఎన్నో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేశామని నిరంతరం గ్రామ ప్రజల పక్షాన ప్రజల సమస్యలపై పోరాడి అధికారపక్షం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల పట్ల చిన్నచూపు చూపి ప్రజలను ఇబ్బందులు గురిచేసిందని సిపిఎం నాయకులు ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు ప్రజలు సిపిఎం పార్టీని ఈ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపిస్తారని సిపిఎం నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## ఏకగ్రీవ సర్పంచులు వీరే..!





**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండల వ్యాప్తంగా స్థానిక ఎన్నిక మూడవ విడత నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ మంగళవారంతో ముగిసింది. మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలకు గాను 23పంచాయతీలలో 122 మంది అభ్యర్థులు పోటీలో నిలవగా శంబునిగూడెం, వినోబానగర్ గ్రామ పంచాయతీ బరిలో గంగావత్ నవీన్, తాటి సువార్త ఒకొక్కరే మిగలడంతో వినోభానగర్ పంచాయతీ అభ్యర్థి గంగావత్ నవీన్, (కాంగ్రెస్) శంబునిగూడెం పంచాయతీ అభ్యర్థిని తాటి సువార్త (కాంగ్రెస్) ఏకగ్రీవమయ్యారు. చివరి వరకు ప్రత్యర్థులు బరి నిలిచి. బుజ్జగింపులు, ఇతర కారణాలతో పోటీ నుంచి తప్పుకొన్నారు. ఏకగ్రీవం కావడంతో ఆయా గ్రామాల్లో సందడి నెలకొంది. గ్రామానికి ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా వెల్లడించారు.

## సత్తుపల్లిలో బిఆర్ఎస్ సంబరాలు

**పింక్ బెలూన్లు ఎగరేసిన బిఆర్ఎస్ నాయకులు**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** తెలంగాణ సాధన కోసం తెలంగాణ బాపు కేసీఆర్ చేపట్టిన చారిత్రక నిరాహార దీక్ష విజయవంతమైన డిసెంబర్ 9 సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు మంగళవారం పట్టణంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం పక్కన గల పట్టణ ప్రకృతి వనంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం పార్టీ శ్రేణులు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలర్పించి, నివాళులు తెలిపారు. అనంతరం ఏకత, సంకల్పానికి సూచకంగా పింక్ బెలూన్లను ఆకాశంలోకి ఎగురవేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కూసంపూడి మహేష్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రఫీ, టిఆర్ఎస్ నాయకులు మల్లూరు అంకమరాజు, మరికంటి శ్రీను, వల్లభనేని పవన్, బెల్లంకొండ రాము, గాదె సురేష్, అద్దంకి అనిల్, మానుకోట మధు, భాషా తదితరులు పాల్గొన్నారు.

## రామానగరం సర్పంచ్ ఏకగ్రీవం



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిధిలోని రామానగరం సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. సర్పంచ్ గా ఒంటెద్దు వెంకటమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ గ్రామంలో నామినేషన్ వేసిన బీఆర్ఎస్ అభ్యర్థులు ఉపసంహరించుకోవడంతో కాంగ్రెస్ అభ్యర్థి ఒంటెద్దు వెంకటమ్మ సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఎన్నిక ఏకగ్రీవం కావడం కోసం కృషి జరిపిన శాసన సభ్యులు డా. మట్టా రాగమయి దయానంద్ దంపతులతో సహా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివా వేణు, సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నర్సింహరావు, గ్రామ ప్రజలకు ఈ సందర్భంగా వెంకటమ్మ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికలకు ప్రతిఒక్కరూ సహకరించాలి

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ 44గంటల ముందు నుండి సైలెంట్ పీరియడ్ అమలులో ఉంటుందని, ప్రతిఒక్కరూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని మధిర సిఐ మధు అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు 163 ఎన్నికల కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలు మొదటి విడతగా మధిర రూరల్ సర్కిల్‌లోని మధిర, బోనకల్, ఎర్రుపాలెం మండలాల్లో జరగనున్న నేపథ్యంలో ఎన్నికలు శాంతియుతంగా నిష్పక్షపాతంగా జరిగేందుకు ప్రతిఒక్కరూ ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.

## గ్రామాల అభివృద్ధి మన లక్ష్యం



**ప్రజాపక్షం/కరకగూడెం:** పారదర్శక పాలన, గ్రామాల అభివృద్ధి మన లక్ష్యం అని, అధికార పార్టీకి ఓటేద్దాం.. అభివృద్ధికి బాటేద్దం..అని కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ కోరారు. కరకగూడెం మండలంలో డిసెంబర్ 11వ తేదీ గురువారం గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా మీతో ఒక ముఖ్యమైన విషయం పంచుకోవాలని ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఎన్నికలు మీ గ్రామ అభివృద్ధికి, మీ కుటుంబ భవిష్యత్తుకు ఎంతో కీలకమైనవి అన్నారు. కావున తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ, గ్రామ అభివృద్ధి దిశలో ముందడుగు వేయడానికి మీరు తగిన నిర్ణయం తీసుకొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ , వార్డు మెంబర్ అభ్యర్థులను వారికి కేటాయించిన గుర్తులపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తారని ఇక్బాల్ హుస్సేన్ అన్నారు.

# సమస్యల సుడిగుండంలో ప్రభుత్వ పెన్షనర్లు

### -ఎస్‌జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వ పెన్షనర్లు సమస్యలతో బాధ పడుతూ మనో వేదనతో తనువులు చాలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం శోచనీయమని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్‌జిపిఏటి) జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య తెలిపారు. మంగళవారం కృషి భవన్‌లో జరిగిన ఎస్‌జిపిఏటి ముఖ్య కార్యకర్తల సమావేశానికి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పరిశ పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్ లు మాట్లాడుతూ పెన్షనర్ల ఉద్యోగ విరమణ బకాయిల విడుదల కోసం పెన్షనర్ల జేఏసి పిలుపు మేరకు ఈనెల 24న జిల్లా కేంద్రంలో నిరసన దీక్షలు చేపట్టనున్నామన్నారు. హెల్త్ కార్డులు లేక పెన్షనర్లు అవస్థలు పడుతున్నారని రెండేళ్లుగా హెల్త్ కార్డులు ఇస్తామంటూ ప్రభుత్వం తాత్సర్యం చేస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెన్షనర్ల సమస్యల సత్వర పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పెన్షనర్లు మనో వేదనకు గురై తనువులు చాలిస్తున్నారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక కార్యదర్శి గుర్రాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఉడుగు వెంకటేశ్వర్లు, జిల్లా బాధ్యులు ప్రసాదరావు, నాగప్రసాద్, కృష్ణారావు, సుధాకర్, మధుకర్‌రెడ్డి, వీరభద్రరావు, మహ్మద్ హుస్సేన్, శ్రీనివాసరావు, కృష్ణయ్య పాల్గొన్నారు.

# ఎస్‌బిఐటిలో ఘనంగా హ్యాకథాన్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రేపటి సమస్యలకు నేడే పరిష్కారం కనుగొనడం హ్యాకథాన్ లక్ష్యమని ఎస్‌బిఐటి కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. మంగళవారం కళాశాలలో నిర్వహించిన రెండు రోజుల అంతర్గత హ్యాకథాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుండాల కృష్ణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గుండాల కృష్ణ మాట్లాడుతూ ఆలోచనలను కోడ్ రూపంలోకి మార్చడంలో హ్యాకథాన్ ఉపయోగపడుతుందని తెలిపారు. మొదటి సంవత్సరంలోనే విద్యార్థులు ఐడియాథాన్, హ్యాకథాన్ వంటి పోటీలలో చురుగ్గా పాల్గొనడం హర్షించదగ్గ విషయమన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి మాట్లాడుతూ కళాశాలలోని ఇన్నోవేషన్ అండ్ ఇన్క్యుబేషన్ సెల్ ద్వారా లాంచ్ ప్యాడ్ 1.0 పేరుతో నిర్వహించిన హ్యాకథాన్‌లో 35 బృందాలు పాల్గొన్నాయన్నారు. విజేతలకు రానున్న రోజుల్లో నిర్వహించే జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తామన్నారు. కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య మాట్లాడుతూ విద్యార్థుల్లోని ఆలోచనలకు పూర్తి రూపాన్ని అందించి ఆచరణలోకి తీసుకు రావడమే హ్యాకథాన్ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రిన్సిపాల్ డా॥ జి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ విద్యతో పాటు ఆధునీక సాంకేతిక రంగాల్లో జరుగుతున్న మార్పులను అలవర్చుకుని ఇటువంటి వినూత్న పోటీల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న నూతన ఆవిష్కరణలను వెలికితీయవచ్చునన్నారు. అటానమస్, న్యాక్ ఎ ప్లస్ హోదా తమ కళాశాల బాధ్యతను మరింతగా పెంచిందన్నారు. ఈ ఏడాది జిల్లా స్థాయి ఐడియాథాన్ నిర్వహించామని, హ్యాకథాన్ రెండవ రోజున విజేతలను ప్రకటించి బహుమతులను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్నోవేషన్ అండ్ ఇన్క్యుబేషన్ సెల్ ఇంచార్జి డా॥ మురళీమోహన్, పి.అశ్వని, అకాడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, హెచ్‌వోడిలు అమిత్ బిందాజ్, చరణ్ సింగ్, సుప్రియ, స్ఫూర్తి, పద్మావతి, రామకృష్ణ, నాగమణి, ప్రభాకర్, టిపివో సవిత తదితరులు పాల్గొన్నారు.

# రెండు పంచాయతీలు ఏకగ్రీవం

### 30 పంచాయతీల్లో పోటీ



**ప్రజాపక్షం/పెనుబల్లి:** ఈ నెల 17 న జరగనున్న పంచాయితీ మూడో విడత ఎన్నికల్లో భాగంగా పెనుబల్లి మండలం లో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ మంగళవారం తో ముగిసింది. మండలంలో మొత్తం 33 పంచాయతీలు ఉండగా గౌరారం పంచాయతీ కోర్టు ఆదేశాలతో ఎన్నికల నిలిచిపోయింది. నామినేషన్ల ఉపసంహరణ ముగిసిన రోజున రెండు పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి గంగదేవి పాడు, పాత అగ్రహారం, పంచాయతీలు ఏకగ్రీవమైనట్లు అధికారులు ప్రకటించారు. ఇక మిగిలిన 30 పంచాయతీల్లో సర్పంచి పదవులకు ఎన్నికలు జరగనుండగా పంచాయతీలో పంచాయతీ సర్పంచి పదవికి మాత్రమే ఎన్నికలు జరగనుండగా ఆ పంచాయతీలో ఉన్న అన్ని వార్డులు ఏకగ్రీవం అయినట్లు అధికారులు ధ్రువీకరించారు. వియం బంజర పంచాయతీ లో కొన్ని వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. మండలం మొత్తం 30 పంచాయతీ ల కు 290 వార్డు మెంబర్లకు నామినేషన్ లు దాఖలు కాగా కొన్ని ఉపసంహరణ జరగ్గా మిగిలిన వార్డులకు పోటీ జరగనుండగా ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి అభ్యర్థుల భవితవ్యం 17 జరగనున్నాయి.

# విద్యావేత్త అమరనేని అప్పారావు గెలిపించండి

### శాసనమండలి సభ్యులు తాతా మధు, వైరా మాజీ ఎంపిపిలు కట్టా కృష్ణార్జున్‌రావు, బొంతు సమత పిలుపు



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం గొల్లెనపాడు సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విద్యావేత్త అమరనేని అప్పారావు ఉంగరం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని శాసనమండలి సభ్యులు తాతా మధు, వైరా మాజీ ఎంపిపిలు కట్టా కృష్ణార్జున్‌రావు, బొంతు సమత పిలుపునిచ్చారు. డిసెంబర్11న జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్, సిపిఐ, తెలుగుదేశం, ఎంఆర్‌పిఎస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థి అమరనేని అప్పారావు విజయంతో సమగ్ర గ్రామ అభివృద్ధికి మార్గం అవుతుందని అన్నారు. వందలాది మంది పేద విద్యార్థులు ఉచిత విద్య అందించిన వ్యక్తి అప్పారావు అని, ప్రజా సమస్యలపై అవగాహనతో పాటు రాజకీయ నిబద్ధత కలిగిన అప్పారావు ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి అమరనేని అప్పారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబుర, బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు కిలారు శ్రీనివాసరావు, వనమా విశ్వేశ్వరరావు, మద్దెల రవి, వెంపటి కృష్ణ, మడుపల్లి నాగేశ్వరరావు, అమరనేని కృష్ణ, కిలారు శ్రీనివాసరావు, వెంపటి రాజా, అమరనేని వెంకటేశ్వరరావు, నల్లమోతు వెంకటనారాయణ, మడుపల్లి ఏసు, కందుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# బత్తులపల్లి సర్పంచ్ ఏకగ్రీవం



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని సర్పంచ్ అభ్యర్థి గుగులోతు ఉమారాణి ఏకగ్రీవం అయ్యారు. గ్రామ పెద్దలు ప్రముఖులు అందరి సహకారంతో వార్డు అభ్యర్థులు కూడా ఏకగ్రీవం అయింది. ఇందుకు సహకరించిన శీలం కృష్ణారెడ్డి, జంగా పిచ్చి రెడ్డి, శీలం సత్యనారాయణ రెడ్డి, లక్కిరెడ్డి ఏసు రెడ్డి బొగ్గుల వసంత రెడ్డి తదితరుల సహకారంతో ఏకాభిప్రాయంతో గ్రామస్తుల సమన్వయంతో ఏకగ్రీవం అయినట్లు తెలిపారు. అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఈ సందర్భంగా గ్రామంలో ఆనందం ఉల్లాసం, ఉత్సాహంతో మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు పసుమర్తి చందరరావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ నుండి పలువురు కాంగ్రెస్‌లో చేరిక





**ప్రజాపక్షం/ మధిర :** డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి, అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని సమక్షంలో బిఆర్‌ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామస్తులు చేరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కర్నాటి రామారావు, గ్రామశాఖ అధ్యక్షులు బంగారం ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 10కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని, వారికి ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మల్లు నందిని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, నాయకుఉలు వేల్పుల చెంచయ్య, పెరుమాళ్ళపల్లి శ్యామ్, బాణోతు వెంకటరమణనాయక్, బాణోతు హనుమంతు, భూక్య చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ పట్టణం కొత్తగూడెం రూట్లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తల్లాడ మండల పార్టీ అధ్యక్షులు, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ ఆధ్వర్యంలో ఎఐసిసి అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపటం జరిగింది. ఈ సందర్భంగా కాపా సుధాకర్ మాట్లాడుతూ 60ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ప్రజల కలను నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియాగాంధీ అని అన్నారు. ఆమె పేరు ప్రపంచ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షర లిఖితం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతేపల్లి భాస్కర్‌రావు, దుండేటి వీరారెడ్డి, ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు, కోడూరు రాము, తాటి నర్సింహారావు, వెంకట్, కటికి ప్రాసాద్, షేక్.జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే గెలిచి చూపించు..

### బిఆర్‌ఎస్ అభ్యర్థికి సవాల్ విసిరిన కాంగ్రెస్ అభ్యర్థి



**ప్రజాపక్షం/ తల్లాడ :** దమ్ముంటే గెలిచి చూపించాలని తల్లాడ మేజర్ పంచాయతీ కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి దగ్గుల రఘుపతిరెడ్డి బిఆర్‌ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిపై సవాల్ విసురుతూ అసభ్యంగా మాట్లాడిన వీడియోక్లిప్పింగ్స్ మంగళవారం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. గతంలో తల్లాడ సర్పంచ్ ఏకగ్రీవం కావటంతో అప్పట్లో ఒప్పందం ప్రకారం పంచాయతీకి డబ్బులు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వలేదని మధ్యవర్తిగా ఉన్న కొందరు డబ్బులు మాయం చేశారని తల్లాడలో పలువురు చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో బిఆర్‌ఎస్ బలపర్చిన తల్లాడ సర్పంచ్‌పై రఘుపతిరెడ్డి అసభ్య పదజాలంతో మాట్లాడటం చర్చనీయాంశంగా మారింది. బిఆర్‌ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి అసత్య ప్రచారం చేస్తున్నారని తెలుపుతూ బిసి కులానికి చెందిన అభ్యర్థిపై అసభ్య పదజాలంతో మాట్లాడటంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బిఆర్‌ఎస్‌కు మంకెన నాగేశ్వరరావు రాజీనామా



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మంరూరల్ మండలంలోని గూడూరుపాడుకు చెందిన బిఆర్‌ఎస్ నాయకుడు, ఏదులాపురం మాజీ సొసైటీ చైర్మన్ మంకెన నాగేశ్వరరావు బిఆర్‌ఎస్ పార్టీకి రాజీనామ చేశారు. ఈ మేరకు మంగళవారం ఖమ్మం జిల్లా పార్టీ, జిల్లా అధ్యక్షుడికి లేఖను పంపారు. గత పది సంవత్సరాలపై బడి బిఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వాన్ని కలిగి ఉండటంతో పాటు క్రియాశీలకంగా పని చేస్తునన్నాను. కానీ ఖమ్మంరూరల్ మండల పార్టీ ఒంటెద్దు పోకడలు, పార్టీకి నష్టం కలిగేలా తీసుకుంటున్న నిర్ణయాలతో ఉద్యమ పార్టీ ప్రజల్లో ఉనికిని కోల్పోతుందన్నారు. ఈ నేపథ్యంలో ఓటములను సైతం చవిచూడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కావున ఈ పరిణమాలతో మనస్థాపానికి లోనై రాజీనామ చేస్తున్నానని, ఆమోదించాల్సిందిగా వినతిలో కోరారు. ఇదిలా ఉండగా మంకెన నాగేశ్వరరావు పార్టీ వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడుతున్నందున సస్పెండ్ చేసినట్లు మండల అధ్యక్షుడు బెల్లం వేణు ప్రకటనలో పేర్కొన్నారు.

# సమష్టి కృషితో సిపిఐ అభ్యర్థులను గెలిపించుకుందాం




- నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధే గెలుపుకు బలం
- ఇంటింటి ప్రచారంలో సిపిఐ మిత్రపక్షాలు భాగస్వామ్యం కావాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : సమష్టి కృషితో నియోజకవర్గంలో సిపిఐ, మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుని అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళదామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో మంగళవారం జరిగిన శ్రీనగర్ కాలనీ గ్రామపంచాయితీ సర్పంచ్, వార్డు అభ్యర్థులు, ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. సర్పంచ్ అభ్యర్థిని పోలిబోయిన సౌజన్యకు పార్టీ కండువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనగర్ ప్రాంతానికి చెందిన పోలిబోయిన సంపత్, పాయం మాధవి, నగేష్, రవి,ఇ సురేందర, సరళ, నరేందర్ తదితరులకు ఎర్ర కుండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో పాషా మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు కృషితో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధే సిపిఐ అభ్యర్థులకు బలమని, జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి విజయాన్ని సులభతరం చేసుకోవాలని సూచించారు. ప్రజలు ప్రలోబాలకు లొంగకుండా ప్రజల కోసం అనునిత్యం శ్రమించే సిపిఐ అభ్యర్థులను గెలిపించడం ద్వారా అభివృద్ధితో పాటు సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పల్లపోతు సాయి, లగడపాటి రమేష్, చాంద్, వెంకటేశ్వర్లు, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదో వార్డు సిపిఐకి ఏకగ్రీవం

ప్రజాపక్షం/జూలూరుపాడు: జూలూరుపాడు మండలపరిధిలోని వెంగనపాలెం గ్రామపంచాయతీ నందు 5వ వార్డ్ సీపీఐకి ఏకగ్రీవం అ య్యింది. ఏఐవైఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా, సతీమణి ఎస్కే హసీనా ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా హసీనా మాట్లాడుతూ పంచాయతీలో సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.



# అశ్వాపురంలో హోరాహోరి ప్రచారం






ప్రజాపక్షం/అశ్వాపురం: అశ్వాపురం గ్రామ పంచాయితీలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగింది. ఎన్నికలలో నిలబడ్డ సర్పంచ్ అభ్యర్థులు ప్రజల్లోకి వెళ్లి ప్రతి వార్డు తిరుగుతూ హామీలు ఇస్తూ వారికి ఓటు వేయాలని అభ్యర్తిస్తున్నారు. అశ్వాపురంలో తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బానోత్ సదర్ లాల్, సిపిఐ, సిపిఎం, బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భూక్య చందులాల్ మధ్య హోరాహోరీ ప్రచారం జరుగుతుంది. ఈసందర్భంగా అశ్వాపురం మండలం ప్రజాపక్షం రిపోర్టర్ ఏ ఏజెండాలతో ప్రచారంలోకి వెళ్తున్నారని వారిని అడుగగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బానోత్ సదర్‌లాల్ మాటల్లో ప్రజా సమస్యలే ఎజెండాగా ముందుకు వెళ్తానని, వాటిని పూర్తి అయ్యేంత వరకు నిద్రపోనని మండలంలోని అశ్వాపురం గ్రామ పంచాయితీని ప్రథమ స్థాయిలో నిలబెట్టే దిశగా పని చేస్తానని అన్నారు. అదే విధంగా నేను చేసిన ఉద్యోగంలో కార్మికుల వైపు ఒక ప్రధానమైన యూనియన్ అధ్యక్షుడిగా పని చేసిన అనుభం ఇదే అశ్వాపురం గ్రామ పంచాయితీలో ప్రతి మూలలో ఏ సమస్య ఉన్నదనో ఇట్టే తెలిసే విధంగా ప్రజలలోకి వెళ్లి సమస్యను పరిష్కరించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని , ఆ అనుభవంతోనే మరొక మారు సర్పంచ్ ఎన్నికల బరిలో నిలబడుతున్నానని ప్రజలు ఆశీర్వదించి, గెలిపిస్తారని నమ్మకం ఉన్నదని అన్నారు. అదే విధంగా బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం పార్టీలు బలపరిచిన అశ్వాపురం సర్పంచ్ అభ్యర్థి భూక్య చందులాల్ నాయక్ మాట్లాడుతూ విద్యావంతుడని న్యాయవాద వృత్తిని చేసిన వాడినని గత ప్రభుత్వంలో ఉపసర్పంచిగా చేసిన అనుభవంతో నేడు సర్పంచ్ ఎన్నికల బరిలో నిలబడి ప్రజల ఆశీర్వాదం కోసం ఎదురుచూస్తున్నానని అన్నారు. అశ్వాపురం రసవత్తర రాజకీయ ఎటువైపు తిరుగుతుందో గ్రామ పంచాయితీలో ఏ అభ్యర్థిని గెలిపిస్తారో ఓటర్లు ఎటువైపు ఓటు వేస్తారు గెలుపు గుర్రాలపై ఎవరు స్వారీ చేస్తారు అనేది ఒక్కరోజులో తెలిపోనుంది. సర్పంచ్ గెలుపుపై గ్రామ పంచాయితీ ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్నారు.

# నేను గెలిస్తే మీరు గెలిచినట్టే.. ఆదరించండి.. అభివృద్ధి చేస్తా..

**తుమ్మూరు సర్పంచ్ అభ్యర్థి కూసంపూడి వీరబాబు**



ప్రజాపక్షం/సత్తుపల్లి: నేను గెలిస్తే, మీరు గెలిచినట్లేనని గెలుపు నా ఒక్కడిదే కాదని, అది మనందరి గెలుపని తుమ్మూరు స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కూసంపూడి వీరబాబు ఓటర్లను ఓటు అభ్యర్థిస్తున్నారు. మండల పరిధిలోని తుమ్మూరు పంచాయతీ నుండి ప్రజల మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన కూసంపూడి వీరబాబు ప్రచారంలో వేగం పెంచి దూసుకుపోతున్నారు. గ్రామం పట్ల తనకున్న ప్రేమ, తనను నడిపిస్తుందని, గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్ది రాష్ట్రంలోని మిగిలిన గ్రామాలు తుమ్మూరు వైపు చూసేలా చేస్తానన్నారు. ప్రజలు ఆదరించాలని మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. గ్రామ సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన, శుద్ధి నీరు, కాలువల నిర్మాణం, వృద్ధులు, విద్యార్థులకు అవసరమైన సహాయాలు అందించడంలో తాను ముందుండి పనిచేస్తానని ఆయన హామీ ఇస్తున్నారు. తుమ్మూరు గ్రామ ప్రజలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఆయనకు స్థానికులు ఘన స్వాగతంతో పాటు, అపూర్వ స్పందన లభిస్తుంది. మొదటినుండి ప్రజలకు సేవ చేస్తూ ,పంచాయితీలో పనులు చేపించానన్నారు. వీరబాబుకు గ్రామంలో మంచి పేరు ఉండడం, గతంలో గ్రామంలో త్రాగునీరు డ్రైనేజీలు, వృద్ధాప్య పెన్షన్లు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డుల మంజూరులో పేదలకు చేదోడు, వాదోడుగా ఉంటూ ఆయన చేసిన సేవలు ఈ సర్పంచ్ ఎన్నికలలో ఓట్లు సాధించి పెడతాయని ప్రజలు చెప్తున్నారు. ఈనెల 17న జరగనున్న ఎన్నికలలో తనని తన ప్యానెల్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో కూసంపూడి ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్నారు.

# ఆదరించండి అభివృద్ధి చేస్తా

**బేతుపల్లి ఇంటింటి ప్రచారంలో సర్పంచ్ అభ్యర్థి దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములు)**



ప్రజాపక్షం/సత్తుపల్లి: తనను ఆదరించి, తనను, తన ప్యానెల్ సభ్యులను ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇస్తున్నారు బేతుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములు). ఈ నెల 17న జరగనున్న ఎన్నికల నేపథ్యంలో బేతుపల్లి పంచాయితీకి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములు) ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతూ కత్తెర గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే గ్రామంలో జరిగే అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరస్తూ ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్నారు. తన గెలుపు తో బేతుపల్లి అభివృద్ధి దశ మారుతుందన్నారు. నిరుద్యోగులు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అయ్యేలా వారికి అవసరమయ్యే స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉంచుతానని, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతానన్నారు. టిఆర్ఎస్, బిజెపి తదితర పార్టీలకు చెందిన నాయకులు అమ్ములు కి మద్దతు తెలుపుతూ ఆయన గెలుపు కోసం కృషి చేస్తున్నారు.

# ముగిసిన నామినేషన్ల పరిశీలన

**-ఆరుగురు సర్పంచులు ఏకగ్రీవం**













ప్రజాపక్షం/కారేపల్లి: మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన సింగరేణి మండలంలో మంగళవారం ముగిశాయి. మండలంలోని 41 గ్రామ పంచాయితీలకు ఈ నెల 17వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. కొత్త తండా, బోటితండా, కొత్త కమలాపురం, వెంకటియా తండా, గిద్దవారిగూడెం పంచాయితీల సర్పంచులు ఏకగ్రీవం అయ్యారు. ఈ పంచాయితీలకు సంబంధించి అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంటుంది. గిద్దవారిగూడెం సర్పంచ్‌గా ఈశాల వెంకటేశ్వర్లు, కొత్తతండా గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా ధారావత్ మంగీలాల్, సర్పంచ్‌గా గుమ్మడి సందీప్, వెంకటియా తండా సర్పంచ్‌గా బానోతు బుజ్జి, కొత్త కమలాపురం సర్పంచ్‌గా రాథోడ్ సులోచన, బోటి తండా సర్పంచ్‌గా భూక్య తులసిరామ్ ఏకగ్రీవం కానున్నారు. అయితే అధికారులు సర్పంచులకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్‌కు పంపగా అక్కడ ధ్రువీకరించాల్సి ఉంది. 257 నామినేషన్లు, 356 వార్డు మెంబర్లకు 860 నామినేషన్ పత్రాలు అభ్యర్థులు అందజేశారు. మండలంలోని 41 గ్రామ పంచాయితీలకు సంబంధించి 13 కేంద్రాల ద్వారా నామినేషన్ కేంద్రాల వద్ద అభ్యర్థులు ఇబ్బందులు పడకుండా హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినికి సైకిల్ అందజేత




ప్రజాపక్షం/వైరా: గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాలా లయన్ పుల్లారావు లయన్ మహాలక్ష్మి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా వైరాకి చెందిన ఎం.హేమశ్రీకు సైకిల్‌ను అందించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ లగడపాటి ప్రభాకర్‌రావు, జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆదుకోవడం గ్రేట్ విజన్ క్లబ్ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ విజన్ కోఆర్డినేటర్ లయన్ శ్యామ్‌బాబు, డిసి వరలక్ష్మి, ట్రెజరర్ గంగవరపు కిషన్‌రాయ్, సెక్రటరీ వుయ్యూరు రామకృష్ణ, కె.గోప్, లయన్స్ ఐ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి



ప్రజాపక్షం/పాల్వంచ : అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని డిసిసి ప్రసిడెంట్ తోట ప్రసన్నదేవి అన్నారు. మండల పరిధి జగన్నాథపురం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి బానోత్ అనిత, వార్డు సభ్యులతో కలిసి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటేయాలన్నారు. ఇంటింటికి తిరుగుతూ ఉంగరం గుర్తుపై ఓటేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మతల్లి గుడి ధర్మకర్తల మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ కన్వీనర్ బాద్దర జోషికుమార్, నాయకులు సందా నాయక్, బాలాజీ, కామాచారి, కుమార్, పున్నమ్మ, బాద్దర నాగేశ్వరరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**- సిపిఐతో పొత్తు లేదు...**

స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐతో ఎలాంటి అవగాహన, పొత్తులు లేవని రాష్ట్ర మార్క్‌ఫెడ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు స్పష్టం చేశారు. పాత పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకుల ఫోటోలు కానీ, పార్టీ వ్యక్తులను ప్రచారంలో వాడుకుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాలే జానకిరెడ్డి, ఎర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్నగౌడ్, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతి వర్ధన్, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, వాసమల్ల సుందర్‌రావు,భాషబోయినఅశోక్, కీసర రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి



ప్రజాపక్షం/ములకలపల్లి: ములకలపల్లి మండలంలో అశ్వారావుపేట ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణ మంగళవారం పర్యటించారు. ఈసందర్భంగా మండలంలోని 18 గ్రామ పంచాయితీల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్‌రావు, మాజీ జెడ్‌పిటిసి బత్తుల అంజి, సురభి రాజేష్, సర్పంచ్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు

**-ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు**
**-విద్యార్థి సంఘాలపై ఉన్న ఆర్టీసి కేసు కొట్టివేత**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఆర్టీసి సమ్మె సందర్భంగా 2019లో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులపై పోలీసులు మోపిన అక్రమ కేసును మంగళవారం ఖమ్మం మొదటి అదనపు కోర్ట్ న్యాయమూర్తి కొట్టివేయడం జరిగిందని ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్టీసి సమ్మెను విచ్చిన్నం చేసేందుకు కుట్ర పన్ని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులను నిర్బంధాలకు గురి చేసి అక్రమ కేసులను బనాయించిందన్నారు. 2019లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసిని ప్రైవేటీకరించకుండా ఆర్టీసి కార్మికులు 53 రోజుల పాటు చేపట్టిన సమ్మెకు ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు విద్యార్థి సంఘాలు మద్దతు తెలిపాయన్నారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సమ్మెకు మద్దతుగా పెవిలియన్ మైదానం నుంచి బస్‌డిపో ముట్టడికి చేపట్టిన కేసిఆర్ శవ యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అప్పుడు పోలీసులు, విద్యార్థి సంఘాల నాయకుల మధ్య తోపులాట జరిగిందన్నారు. అప్పుడు తొమ్మిది మందిపై కేసులు పెట్టడం జరిగిందన్నారు. ఆరేండ్లుగా కేసు విచారించిన న్యాయస్థానం పోలీసులు అక్రమంగా కేసులు పెట్టారని కొట్టివేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిర్బంధాలకు భయపడేది లేదని సమస్యలపై నిరంతరం ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. కేసును కొట్టివేసిన న్యాయమూర్తికి, వాదించిన న్యాయవాదులు విప్లవ్ కుమార్, సంధ్య లకు విద్యార్థి సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఇటికాల రామకృష్ణ, చింతల రమేష్, ఆజాద్, మడుపల్లి లక్ష్మణ్, జమ్మి అశోక్, మందా సురేష్, బాగం హేమంత్, గోకినేపల్లి మస్తాన్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి

**-తక్కువ డబ్బుతో ఎక్కువ బీమా**
**-పోస్టల్ అవగాహన సదస్సులో సూపరింటెండెంట్ వీరభద్రస్వామి**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా పొందే పోస్టల్ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం పోస్టల్ శాఖ సూపరింటెండెంట్ వీరభద్రస్వామి తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో టియుడబ్ల్యూజే (ఐజేయు), ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నామ పురుషోత్తం అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన పోస్టల్ అవగాహన సదస్సులో వీరభద్ర స్వామి మాట్లాడారు. తపాలా శాఖలో అమలవుతున్న సేవింగ్, బీమా పథకాలను వివరించారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా పొందే అవకాశం తపాలా శాఖలో ఉందన్నారు. పోస్టల్ శాఖలో అమలవుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పథకాల ద్వారా కుటుంబానికి ఆర్థిక భద్రత ఉంటుందన్నారు. తపాలా శాఖ నుంచి సేవింగ్స్, బ్యాంక్ అకౌంట్, రికరింగ్ డిపాజిట్ అకౌంట్, సుకన్య సమృద్ధి అకౌంట్ పథకాలు అమలవుతున్నాయన్నారు. సేవింగ్స్ బ్యాంక్స్ అకౌంట్ లో అకౌంట్‌ను కేవలం రూ. 500తో ప్రారంభించవచ్చునని దీని వల్ల నాలుగు శాతం వడ్డీ, ఏటిఎం, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ సౌకర్యం ఉంటుందన్నారు. దేశంలో ఎక్కడి నుంచైనా పోస్టాఫీస్ ద్వారా జమతో పాటు డ్రా చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. రికరింగ్ డిపాజిట్ ద్వారా రూ. 100 నుంచి మొదలుకుని ఎంత వరకైనా ఐదేండ్ల పాటు జమ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సుకన్య సమృద్ధి పథకం ద్వారా ఇద్దరు ఆడపిల్లలు ఉన్నవారు రూ. 250తో ఖాతా ప్రారంభించి లక్షన్నర వరకు జమ చేయవచ్చునని తెలిపారు. ఖాతాను ప్రారంభించిన తేదీ నుండి 15 ఏండ్ల వరకు డబ్బులు జమ చేయవచ్చునన్నారు. ఆడపిల్ల పెళ్లి నాటికి నగదు డ్రా చేసుకోవచ్చునని తెలిపారు. జర్నలిస్టులతో పాటు ప్రతి ఒక్కరికి యాక్సిండెంట్ పాలసీ వల్ల ఉపయోగం జరుగుతుందన్నారు. తొలుత రూ. 200 ఖాతా ప్రారంభించి రూ. 550 చెల్లిస్తే ఏడాదికి రూ. 10 లక్షలు బీమా సౌకర్యం ఉంటుందని తెలిపారు. రూ. 750 చెల్లిస్తే రూ. 15 లక్షలు ఇన్సూరెన్స్ ఉంటుందని తెలిపారు. తపాలా జీవిత బీమా, గ్రామీణ తపాలా జీవిత బీమా, ప్రధానమంత్రి సురక్ష బీమా, ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాల ద్వారా అత్యధిక బీమా ప్రయోజనాలను పొందవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రాంనారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులు తపాల శాఖ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఇలాంటి అవగాహన సదస్సుల ద్వారా వ్యక్తితో పాటు కుటుంబాలకు కూడా ఎంతో ఉపయోగం ఉంటుందని తెలిపారు. అనంతరం 10 మంది ఇన్సూరెన్స్ పాలసీలను తీసుకున్నారు. ఈ సదస్సులో పోస్టల్ శాఖ ఖమ్మం మేనేజర్ రాజేష్, టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, ప్రెస్ క్లబ్ కోశాధికారి కళ్యాణ్ చక్రవర్తి, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పోలీస్ వలయంలో పోలింగ్ కేంద్రాలు

**- భారీ పోలీసు బందోబస్తు**
**- 5 ఎఫ్ఎస్టీ..15 ఎస్ఎస్టీ బృందాలతో నిఘా**
**- వివరాలు వెల్లడించిన సిపి సునీల్‌దత్**



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో రెండువేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీసు కమిషనర్ సునిల్‌దత్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. ఎన్నికలలో పోలీసుల విధివిదానాలపై దిశానిర్ధేశం చేశామన్నారు. పౌరుల స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా, ప్రలోభాలకు తావులేకుండా ఓటర్లు స్వచ్ఛందంగా తమ ఓటుహక్కును వినియోగించుకునేలా జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక దృషిసారించి తగు ఏర్పాట్లు చేసిందన్నారు. ఇప్పటికే ఎన్నికలు జరిగే మండలాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. గుర్తించిన సమస్యత్మక పోలింగ్ కేంద్రాల వద్ద సాయుధ బలగాలను మోహరించామన్నారు. స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్ పార్టీలతో పాటు 5 ఎఫ్ఎస్టి, 15 ఎస్ఎస్టి బృందాలతో నిరంతరం నిఘా కొనసాగుతోందన్నారు. డబ్బు, మద్యం ప్రభావితాన్ని నియంత్రించేలా తనిఖీలు చేపడుతున్నామన్నారు. ఇప్పటికే 953 కేసుల్లో 6403 మందిని తహసిల్దార్ ఎదుట హాజరుపరిచి బైడవర్లు చేశామన్నారు. జిల్లాలో జరిగే మూడు విడతల ఎన్నికలలో 184 సమస్యత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని వాటిలో నామినేషన్ దాఖాలు ప్రక్రియ నుంచే పోలీసు నిఘా పెంచామన్నారు. గ్రామాల్లో ప్రతి కదలికపై ఏసిపి స్థాయి అధికారి ఆధ్వర్యంలో నిరంతరం పర్యవేక్షణ ఉందన్నారు. పోలింగ్ రోజు ప్రత్యేక బలగాలతో బందోబస్తు నిర్వహిస్తామని, జిల్లా కేంద్రంలో స్పెషల్ బ్రాంచ్, ఇతర సిబ్బందితో ఇరవైనాలుగు గంటలు పనిచేసేలా ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తాంగా, అంతర్‌రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో 16 చెక్ పోస్టు ఏర్పాటు చేసి ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలతో నిరంతరం తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అనధికారికంగా మద్యం నిల్వలు చేసుకుని విక్రయాలు సాగిస్తున్న బెల్ట్ షాపులపై దాడులు చేసి 12 లక్షలు విలువ చేసే 1200 లీటర్ల మద్యం సీజ్ చేసినట్లు సిపి తెలిపారు. జిల్లాలో తుపాకులు కలిగిన 86 మంది తమ ఆయుధాలను జిల్లా పోలీసు హెడ్ క్వాటర్స్‌లో అప్పగించినట్లు తెలిపారు. 207 మంది రౌడీ షీటర్లు, 1100 మంది ట్రబుల్ మంగర్స్ పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచామన్నారు. ఎన్నికలు జరిగే డివిజన్లలో ఇద్దరు ఏసిపి స్థాయి అధికారులను నోడల్ అధికారులుగా నియమించామన్నారు. శాంతిభద్రతల దృష్ట్యా ఎన్నికలు జరిగే మండలాల్లో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కోసం గ్రామాల వారిగా భద్రతా చర్యలు తీసుకున్నట్లు పోలీసు కమిషనర్ సునిల్‌దత్ వివరించారు.

**పోలింగ్ బందోబస్తులో పాల్గొనే అధికారులు వీరే...**

అడిషనల్ డిసిపిలు ప్రసాద్‌రావు, రామానుజం, కుమారస్వామి, విజయబాబు, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతిరెడ్డి, వసుంధర యాదవ్, శ్రీనివాసులు, మహేష్, సాంబరాజు, సత్యనారాయణ, సర్వర్, సుశీల్‌సింగ్, నర్సయ్యతో పాటు సిఐలు, రిజర్వ్ ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్సైలు, ఇతర పోలీసు సిబ్బంది, హోంగార్డులు మొత్తం రెండు వేలమంది బందోబస్తులో పాల్గొంటారని సిపి వివరించారు.

# ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

**- స్వతంత్ర అభ్యర్థి రామడుగు రమేష్‌రావు**



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** రఘునాధపాలెం గ్రామ ప్రజలు ఆదరించి ఓట్లు వేస్తే గ్రామ ప్రజలకు సేవ అందించడానికి అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నానని రఘునాధపాలెం బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన స్వతంత్ర అభ్యర్థి రామడుగు రమేష్‌రావు అన్నారు. రఘునాధపాలెం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామడుగు ధర్మ తిరుమలరావు జూపెడ రఘునాధపాలెం ఉమ్మడి గ్రామాలకు 1951లో సర్పంచ్‌గా ఏకగ్రీవంగా మూడు ధపాలు బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుండే గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు చేరువై గ్రామాభివృద్ధిలో పాల్పంచుకున్నారు. ఆయన వారసత్వాన్ని తీసుకుని హైద్రాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా డాక్టరేట్ పొందిన విద్యావేత్త పదవి విరమణ పొందిన తర్వాత సొంత గ్రామంలో ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో బిఆర్ఎస్ బలపర్చిన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఆయన నామినేషన్ దాఖలు చేసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తనను సర్పంచ్‌గా గెలిపిస్తే రాఘునాధపాలెం గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజలంతా ఉంగరం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతోగెలిపించాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలి



**ప్రజాపక్షం/ఎర్రుపాలెం :** ఈ నెల 11వ తేదీ జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ అధ్యక్షురాలు మల్లు నందిని అన్నారు. మంగళవారం మండల పరిధిలోని భీమవరం, విద్యానగర్, గుంటుపల్లి గోపవరం, అయ్యవారిగూడెం గ్రామాల్లో ఆమె మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేశారు. భట్టి విక్రమార్క చేసిన అభివృద్ధి పనులను వివరించారు. కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, యరమల పూర్ణచంద్రారెడ్డి, అనుమోలు వెంకటకృష్ణారావు, శీలం శ్రీనివాస్‌రెడ్డి, సామినేని హన్మంతరావు, మూల్పూరి శ్రీనివాసరావు, సర్పంచ్ అభ్యర్థులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# బుగ్గపాడు పంచాయతీని అభివృద్ధి చేస్తా..

**సర్పంచ్ అభ్యర్థి బొడ్డు రోజా లక్ష్మి**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఈ నెల 17 జరగనున్న ఎన్నికలలో ఉంగరం గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బుగ్గపాడు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నారు సర్పంచ్ అభ్యర్థిని బొడ్డు రోజా లక్ష్మి. మంగళవారం బుగ్గపాడు గ్రామంలో వార్డు సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు సర్పంచ్ అభ్యర్థిని బొడ్డు రోజా లక్ష్మి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుగ్గపాడు గ్రామం పారిశ్రామికంగా శరవేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచి, ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఉంగరం గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఓటు అభ్యర్థించారు సర్పంచ్ అభ్యర్థిని రోజా లక్ష్మి.

# తెలంగాణ తల్లి సోనియాగాంధీ

**ఎమ్మెల్యే రాగమయి, రాష్ట్ర నాయకుడు దయానంద్**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** తెలంగాణ ప్రజల కొన్ని ఏండ్ల కలను సాకారం చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని కొనియాడారు సత్తుపల్లి శాసన సభ్యురాలు డా. మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్ హాజరై జన్మదిన కేక్ కట్ చేసి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణను ఏర్పాటు చేసిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ అని, తెలంగాణ ఉన్నంత కాలం సోనియమ్మ వారి గుండెల్లో చిరస్థాయిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కుమారి, పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజల రాణి గణేష్, కమల్ పాషా, పింగుల సామ్యూల్, ఎన్ఎస్‌యుఐ నాయకులు సందీప్ గౌడ్, విరివాడ నాగభూషణం, పార్థసారథి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.